క్లుప్తంగా

డిప్యూటీ డీఈఓ తనిఖీలు



దుత్తలూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కావలి డిప్యూటీ డీఈఓ హరిప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనను అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఈఓలు వెంగయ్య, రమేష్, హెచ్ఎం రమణమ్మ ఉన్నారు.

యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేస్తే చర్యలు

ఉదయగిరి రూరల్: గండిపాళెం పాన్నెబోయిన చెంచురామయ్య జలాశయం పరిధిలోని వాగుల్లో యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలవనరుల శాఖ డీఈఈ చంద్రమౌళి గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గండిపాళెం వాగు ప్రాంతంలో కొందరు జేసీబీలతో ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని ఫిర్యాదులు అందాయన్నారు. ఇసుక అవసరమైన వారు కూలీల సాయంతో ట్రాక్టర్లలో తీసుకెళ్లాలని సూచించారు. జేసీబీతో ఇసుక తవ్వకాలు చేయడం వల్ల భారీ గుంతలు ఏర్పడి భవిష్యత్తులో ప్రమాదకరంగా మారుతాయన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి యంత్రాలను వినియోగించొద్దని సూచించారు.

ఏపీఎం బాధ్యతల స్వీకరణ



సీతారామపురం : మండల వెలుగు ఏపీఎంగా శ్రీరామ శ్రీనివాసరావు గురువారం బాధ్యతల స్వీకరించారు. ఆయన దుత్తలూరులో ఏపీఎంగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న వైనా రూత్ పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు.

ఆత్మకూరు ఆర్టీసీ డీఎంగా శివకేశ్‌యాదవ్



ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజరుగా ఎం శివకేశ్‌యాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతన డీఎంను అసిస్టెంట్ డిపో మేనేజర్ రాజ్‌కుమార్‌తో పాటు ఆర్టీసీ యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయాలి

సీతారామపురం : రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవని తహసీల్దార్ పీవీ కృష్ణారెడ్డి రేషన్ డీలర్లను హెచ్చరించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులకు జూలై నెలకు సంబంధించిన రేషన్‌ను ఈ నెల 30న డోర్ డెలివరీ చేయాలని సూచించారు. డీటీ సందాని, ఆర్‌ఐ సుభాని, వీఆర్వోలు పాల్గొన్నారు.

సర్వే అడ్డగింత

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని వినాయక సెంటర్ నుంచి ఎస్సీ కాలనీ వరకు స్థలాలను సర్వే చేపట్టేందుకు గురువారం వచ్చిన సర్వేయర్లను స్థానికులు అడ్డుకున్నారు. ఇటీవల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక స్పందనలో కొందరు దళితులు తమ స్థలాలను సర్వే చేయాలని ఆర్డీఓ పావనికి వినతిపత్రం అందజేశారు. ఆమె సూచనల మేరకు గురువారం మండల సర్వేయర్ అజీజ్ ఆధ్వర్యంలో గ్రామసచివాలయ సర్వేయర్లు సర్వే చేపట్టేందుకు రాగా స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామకంఠం పేరుతోనే స్థలాలు ఉన్నాయని, ఎవరికీ పట్టాలు లేవని, ఒకరి ఇంటి ముందు ఖాళీ స్థలం ఉంటే వారికే చెందుతుందని, మిగిలిన వారు వచ్చి ఆక్రమించుకునేందుకు చూస్తే సహించేది లేదన్నారు. అన్ని వివరాలు తెలుసుకుని అధికారులు సర్వే చేపట్టాలన్నారు. ఖాళీ స్థలాల డాక్యుమెంట్లను తెచ్చేవరకు సర్వేను నిలిపివేయాలని కోరడంతో సర్వే అధికారులు వెనుదిరిగి వెళ్లారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన

వింజమూరు(ఉదయగిరి): వింజమూరులోని పాతూరు, బీసీ కాలనీ, కొత్తూరులోని పాఠశాలల్లో ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రభుత్వ వైద్యురాలు సీహెచ్ దివ్య గురువారం అవగాహన కల్పించారు. అనంతరం 140 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అధిక శాతం మందిలో ఫ్లోరోసిస్ ఉన్నట్లు గుర్తించి మందులు అందజేశారు. హెచ్ఎంలు జే వెంకటేశ్వరరావు, పీ కొండారెడ్డి, షఫిఅహ్మద్ పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

సోమశిల: అనంతసాగరం మండలం రేవూరు, కొత్తపల్లి, అనంతసాగరం, ఉప్పలపాడు, చిలకలమర్రి, సోమశిల కాంప్లెక్స్‌ల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదును గురువారం చేపట్టారు. రాష్ట్ర కౌన్సిలర్ కరీంమొహిద్దీన్, జిల్లా బాధ్యులు రమణారెడ్డి, మహబూబ్‌బాషా, ప్రసాద్, సందాని, ముజీబ్, షఫీ, గోపి, ప్రభుకుమార్, అంజిద్, రత్నారెడ్డి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వేరుశనగ సాగుపై రైతుల దృష్టి

- వరికి ప్రత్యామ్నాయంగా సాగు
- ఎకరాకు రూ.40వేల వరకు పెట్టుబడి



సంగం మండలం పడమటిపాళెంలో స్ప్రింకర్ల ద్వారా సాగు చేసిన వేరుశనగ పంట

సంగం: జిల్లాలోని రైతులు వేరుశనగ సాగుపై దృష్టి సారించారు. వేరుశనగ పంట లాభదాయకంగా ఉండడంతో ఖరీఫ్ సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా ఈ పంట సాగుచేపడుతున్నారు. జిల్లాలోని సంగం, బుచ్చిరెడ్డిపాళెం, అనంతసాగరం, మర్రిపాడు, కలువాయి, కావలి, ఇందుకూరుపేట, విడవలూరు, తదితర మండలాల్లో ని రైతులు పంటను సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వేరుశనగ సాగుకు అనుకూలంగా ఉండే ఇసుక, ఎర్రమట్టి నేలల్లో సుమారు 20వేల ఎకరాల్లో పంటను సాగుచేస్తున్నట్లుగా వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గత రబీ సీజన్‌లో ధాన్యానికి ధరలు లేక రైతులు నష్టపోయారు. ఖరీఫ్ సీజన్‌లో పొలాలను బీళ్లుగా ఉంచలేక ప్రత్యామ్నాయ పంటగా వేరుశనగ సాగు వైపు దృష్టి సారిస్తున్నట్లుగా వారు చెబుతున్నారు.

విత్తనాల ఎంపిక..

జిల్లా వ్యాప్తంగా అధిక శాతం రైతులు ట్యాన్-24, బోల్డ్-7 పంట రకాలను సాగుచేస్తున్నారు. ట్యాన్ 73 రకాన్ని అతి తక్కువ మంది మాత్రమే సాగుచేస్తున్నారు. బోల్డ్-7 రకం ఇసుకతో కూడిన గరపనేలలు, నీరు త్వరగా ఇంకిపోయే ఎర్ర నేలల్లో సాగుకు అనువుగా ఉంటుంది. ఒక చదరపు మీటరకు 44 మొక్కలు ఉండేలా, విత్తనాలను 5 సెం.మీల కంటే ఎక్కువ లోతులో విత్తకుండా రైతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఎరువుల యాజమాన్యం

వేరుశనగ పంట సాగుకు ముందుగా భూసార పరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా ఎరువులను వాడుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. దుక్కిలో 3 నుంచి 4టన్నుల వరకు పశువుల పేడను వేసుకోవాలి. ఎకరాకు 100కిలోల సూపర్‌పాస్ఫేట్, 33కిలోల పొటాష్, 18కిలోల యూరియాను విత్తనాలు విత్తే సమయంలోనే దుక్కిలో వేసుకోవాలి. 30రోజుల తర్వాత తొలి పూత దశలో మరో 10 నుంచి 15కిలోల యూరియా వేసుకోవాలి. ఊడలు దిగే సమయంలో ఎకరాకు 200కిలోల జిప్సమ్‌ను మొక్క మొదళ్ల వద్ద వేసి మట్టితో కప్పాలి. జింక్ లోపంతో ఆకులు చిన్నవిగా మారుతాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఎకరాకు 400గ్రాముల జింక్‌సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటితో కలిపి వారం రోజుల్లో రెండుసార్లు పంటపై పిచికారీ చేయాలి. వేరు శనగ సాగుకు విత్తనాల నుంచి దుక్కి, కూలిలు, ఎరువులు , తదితర ఖర్చులు కలిపి ఎకరాకు రూ.40వేల వరకు పెట్టుబడి అవుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు.

లాభదాయకంగా సాగు

ప్రస్తుతం వరి పంట కంటే వేరుశనగ సాగు చేస్తున్న రైతులే అధిక లాభాలు పొందుతున్నారు.గతేడాది వేరుశనగ సాగు చేపట్టిన రైతులు లాభాలను పొందారు. పంట కాలం తక్కువ కావడం, తక్కువ సాగు ఖర్చుతో అధిక దిగుబడులు వస్తుండడంతో వరికి ప్రత్యామ్నయంగా వేరుశనగ పంట సాగుపై రైతులు దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా బోల్డ్-7 రకం సాగు చేపట్టడం ద్వారా సాగుఖర్చులు పోను ఎకరాకు సుమారు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు ఆదాయం వస్తోందని రైతులు చెబుతున్నారు. బోల్డ్-73 రకం విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మరింత ఆదాయం దిశగా వెళ్లవచ్చునని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



సీతారామపురం: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావుమాదిగ

ఉదయగిరి/సీతారామపురం: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. ఉదయగిరి మండలం గన్నేపల్లి, సీతారామపురం మండలం మారంరెడ్డిపల్లి ఎస్సీకాలనీల్లో గురువారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి పల్లెల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి సంబరాలు నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామ కమిటీలను నియమించారు. ఎంఎస్పీ ఉదయగిరి నియోకవర్గ ఇన్‌చార్జి పీ అంబేడ్కర్‌మాదిగ, ఉదయగిరి మండల ఇన్‌చార్జి బీ బాలగురవయ్య, సీతారామపురం మండల కన్వీనర్ కొడవకంటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పదహారు రోజుల పండగ

ఉదయగిరి రూరల్: మండలంలోని గన్నేపల్లి పంచాయతీ పరిధిలో వెలసియున్న అడవి పేరంటాలమ్మ ఆలయంలో పదహారు రోజుల పండగను గురువారం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు నిర్వహించి పదహారు రోజులు పూర్తయిన సందర్భంగా అర్చకులు అమ్మవారికి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఉదయగిరి డిపో మేనేజర్ బదిలీ

ఉదయగిరి రూరల్: ఉదయగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు నెల్లూరు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ అధికారిగా బదిలీ అయ్యారు. గురువారం ఆయన రిలీవ్ అయి వెళ్లారు. ఈ సందర్భంగా డీఎంను డిపో ఉద్యోగులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఉదయగిరి రూరల్: గండిపాళెంలోని ఏపీ బాలుర గురుకుల పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పుష్పరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ పీజీటీ, టీజీటీ, జీవశాస్త్రం పీజీటీ, పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అర్హులైన వారు జూలై 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2025 డీఎస్సీ నియమ నిబంధనల ప్రకారం ఉప విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలోని కమిటీ ద్వారా డెమో తరగతుల ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు.

వేతనాలు చెల్లించాలని
పారిశుధ్య కార్మికుల నిరసన



అల్లూరులో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు



ఉదయగిరిలో నిరసన తెలుపుతున్న కార్మికులు

ఉదయగిరి/అల్లూరు: తమకు వేతనాలు చెల్లించాలని కోరుతూ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు ఉదయగిరి, అల్లూరులోని ప్రభుత్వ ఆస్పత్రుల ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నామని తెలిపారు. తమకు ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. బయట అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామన్నారు. ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నా సరైన సమాధానం ఇవ్వడం లేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించి వేతనాలను మంజూరు చేయాలని కోరారు. అనంతరం వైద్యాధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

మత్తు పదార్థాలతో జీవితాలు ఛిన్నాభిన్నం



ఆత్మకూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ



అనంతసాగరంలో..



కలిగిరిలో..



ఉదయగిరిలో ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు



సంగంలో..



ఏఎస్‌పేటలో..

ఆత్మకూరు: మత్తు పదార్థాలకు బానిసైతే జీవితాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఛిన్నాభిన్నం అవుతాయని ఆత్మకూరు డీఎస్పీ కే వేణుగోపాల్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరులో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీసు స్టేషన్ నుంచి మున్సిపల్ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి మానవహారం నిర్మించారు. పోలీసు స్టేషన్ వద్ద డీఎస్పీ ర్యాలీని ప్రారంభించి మాదక ద్రవ్యాలతో తలెత్తే అనర్థాలను వివరించి దూరంగా ఉండాలని యువతకు సూచించారు. సీఐ గంగాధర్, ఎస్సైలు ఎస్‌కే జిలానీ, బీ సాయిప్రసాద్, తిరుమలేశ్వరరావు, సీహెచ్‌సీ వైద్యులు అస్మా, టీ చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ జీ వేణు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు వాగాల శ్రీహరి, ఏఎన్ఎంలు, నర్సులు, ఆశాకార్యకర్తలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరంలో ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్ నుంచి బద్వేల్ రోడ్డు వరకు విద్యార్థు తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనర్థాలు తలెత్తుతాయన్నారు. వాటికి బానిసవ్వడం వల్ల జీవితాలు నాశనమవుతాయన్నారు. యువత మేల్కొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

సంగం: స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి జాతీయ రహదారి వరకు విద్యార్థులతో కలిసి పోలీసులు గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్మించారు. ఎస్సై రాజేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలతో తలెత్తే అనర్థాలపై అవగాహన కల్పించారు.

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలో ఎస్సై సైదులు ఆధ్వర్యంలో ఠాగూర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్లు రమణారెడ్డి, దొరస్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ఉదయగిరి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఉదయగిరి సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి అంజయ్య, సీఐ వెంకట్రావ్ కోరారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మత్తు పదార్థాలతో తలెత్తే అనర్థాలపై వారు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, పోలీసు సిబ్బంది, న్యాయవాదులు రంగనాయకుల స్వామి ఆలయం నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఎక్సైజ్ సీఐ లక్ష్మణస్వామి, ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు, రఘునాథ్, ఆదిలక్ష్మి, శివరామకృష్ణారెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ మెలిక్రోషన్, వైద్యాధికారిణి శివకల్పన, ఫారెస్ట్ రేంజర్ కుమారరాజా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ప్రిన్సిపల్ ఎల్ నారాయణస్వామి ఆధ్వర్యంలో అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.

కలిగిరి: కలిగిరిలో సీఐ వెంకటనారాయణ, ఎస్సై వెంకటనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఎక్సైజ్ సీఐ మహ్మద్ అబ్దుల్ ఖలీల్, వింజమూరు, జలదంకి ఎస్సైలు వీర ప్రతాప్, లతీఫ్‌ఉన్నీసా, తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాలు చిత్తు

కావలి(జలదంకి): మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు అవుతాయని, వాటికి బానిసై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి సూచించారు. కావలిలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి పెండెం వారి వీధి వరకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఆర్డీవో వంశీకృష్ణ, డీఎస్పీ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సీతారామపురానికి అదనపు బస్సు సర్వీసు



ప్రైవేటు వాహనాన్ని అడ్డుకుంటున్న బద్వేలు డీఎం చైతన్య నిరంజన్

సీతారామపురం : సీతారామపురం-పోరుమామిళ్ల నడుమ అదనపు బస్సు సర్వీసులను నడిపేందుకు చర్యలు తీసుకుంటామని బద్వేలు డిపో మేనేజర్ చైతన్యనిరంజన్ తెలిపారు. గురువారం ఆయన సీతారామపురంలో పర్యటించారు. సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో ప్రయాణికులను ఎక్కించుకుని పోరుమామిళ్లకు వెళుతున్న ప్రైవేటు వాహనాన్ని అడ్డుకుని అందులోని వారిని దింపి డ్రైవర్‌ను మందలించారు. అనంతరం ప్రయాణికులతో మాట్లాడారు. సీతారామపురం నుంచి పోరుమామిళ్లకు ఒకే ఒక్క బస్సు సర్వీసు ఉండడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రయాణికులు డీఎంకు విన్నవించారు. అందుకు స్పందించిన డిపో మేనేజర్ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు. ప్రయాణికుల సౌకర్యార్థం సీతారామపురం-పోరుమామిళ్ల నడుమ మరో అదనపు బస్సు సర్వీసును నడుపుతామని తెలిపారు. అలాగే పుణ్యక్షేత్రమైన అరుణాచలానికి సీతారామపురం నుంచి ప్రత్యేక బస్సు సర్వీసును నడపనున్నట్లు వెల్లడించారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

జలదంకి: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మండలాధికారులు తమ శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చదువుకుంటూ వెళ్లారు. ఎంపీపీ జీ వెంకటరమణయ్య, ఎంపీడీఓ బ్రహ్మయ్య ఉత్సవ విగ్రహాలుగా కనిపించారు. కొందరు ఎంపీటీసీలు సమాచారం లేక గైర్హాజరయ్యారు. కాగా గత కొంతకాలంగా ఎంపీడీఓ మండలాధికారులనే కాకుండా వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారులను సైతం విసుక్కుంటూ అవహేళనగా మాట్లాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎంపీడీఓ తీరుపై అసంతృప్తితో మరికొందరు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశానికి హాజరుకాలేదని తెలుస్తోంది. ఎంపీపీ వెంకటరమణయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంటున్నట్లు తెలిపారు. ఎంఈఓ నాగేశ్వరరావు, వైస్ఎంపీపీ మేకల ధనమ్మ, ట్రాన్స్‌కో ఏఈ సునీల్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మసూద్, తదితరులు పాల్గొన్నారు.

డీసీపల్లిలో 709 బేళ్ల విక్రయం

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో గురువారం 709 బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలానికి 977 బేళ్లు రాగా, 709 బేళ్లను విక్రయించామని చెప్పారు. వేలంలో కిలో పొగాకు గరిష్ఠంగా రూ.280, కనిష్ఠంగా రూ.160, సగటున రూ.216.06 ధర పలికిందని వివరించారు. వేలంలో 9 కంపెనీలకు చెందిన వ్యాపారప్రతినిధులు పాల్గొన్నారు.

కలిగిరిలో 421 పొగాకు బేళ్ల విక్రయం

కలిగిరి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం 421 బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి శివకుమార్ తెలిపారు. వేలానికి జనరల్ క్లస్టర్‌కు చెందిన రైతులు 566 బేళ్లను తీసుకురాగా, 421 బేళ్లను విక్రయించినట్లు చెప్పారు. వేలంలో కిలో పొగాకు గరిష్ఠంగా రూ.280, కనిష్ఠంగా రూ.160, సరాసరిన రూ.221.94 ధర పలికిందని వివరించారు. వేలంలో పదహారు కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు.

జూలై నుంచి ముఖఆధారిత హాజరు



మాట్లాడుతున్న సీడీపీఓ సునీత

ఉదయగిరి: ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగనవాడీ కేంద్రాల్లో జూలై 1 నుంచి ముఖఆధారిత హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని సీడీపీఓ సునీత సూచించారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగనవాడీ కార్యకర్తలతో సెక్టార్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేస్తున్న ముఖ ఆధారిత హాజరుపై నిర్లక్ష్యం వహించకుండా ప్రతిఒక్కరూ నమోదు చేయాలన్నారు. యాప్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డేటా నమోదును నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. సూపర్‌వైజర్ షాను, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మహిళా సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు ప్రారంభం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు డివిజన్ స్థాయిలో 9 మండలాలకు చెందిన మహిళా సర్పంచ్‌లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. డీఎల్‌డీఓ రమణయ్య, ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఎంపీడీఓ రఫీఖాన్‌తో పాటు పలువురు వక్తలు స్థానిక స్వపరిపాలనలో మహిళా సాధికారతపై అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. కాగా శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా మహిళా సర్పంచ్‌లతో కలిసి అధికారులు గ్రూప్ ఫొటో దిగారు. అయితే శిక్షణతో సంబంధం లేని కుట్టు శిక్షణ కేంద్రంలోని మహిళలను కూడా ఫొటోలో చేర్చడాన్ని చూసి పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్‌డీ రాష్ట్ర పరిశీలకుడు ప్రసాద్, మాస్టర్ ట్రైనర్లు శివ, జిలానీ బేగ్, శ్రీవిద్య, తదితరులు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం గమనార్హం.

అంగన్‌వాడీ సెక్టార్ మహాసభ



మర్రిపాడు: మండలంలోని డీసీపల్లిలో అంగన్‌వాడీ సెక్టార్ మహాసభను సీఐటీయూ మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఐద్వా నాయకురాలు గౌరవరం శ్యామలమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ గతంలో సీఐటీయూ పోరాటాలతోనే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించుకోగలిగామన్నారు. మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా చేసుకోగలిగామన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు, ట్యాబ్‌లు ఇవ్వాలని, పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా వై వసుంధర, అధ్యక్షురాలిగా బీ సుజాత, కార్యదర్శిగా ఎం అరుణ, రెండో లీడర్‌గా వై సుజాత, మూడో లీడర్‌గా శ్రీలత, మినీగా ఎస్ శాంతి, ఆయాగా వై అనంతకుమారిను ఎన్నుకున్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి



ఉదయగిరి: గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యారోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంఈఓ శివకల్పన అన్నారు. స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రం భవనంలో వైద్యా ఆరోగ్య సిబ్బందితో సెక్టార్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది కేటాయించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలన్నారు. కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.

అధికారుల అలసత్వంతోనే తీవ్ర అన్యాయం



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న చిన్నాగంపల్లి వాసులు

సీతారామపురం : రెవెన్యూ అధికారుల అలసత్వం, నిర్లక్ష్య వైఖరితోనే తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో తీవ్ర అన్యాయం జరిగిందని మండలంలోని చిన్నాగంపల్లివాసులు వాపోయారు. గురువారం వారు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. చిన్నాగంపల్లికి చెందిన మామిడిశెట్టి తిరుపాలు, యనమల సుబ్బలక్ష్మ్మకు సర్వేనంబర్ 67-1,51లలో రెండెకరాల చొప్పున అసైన్‌మెంట్ భూమి ఉంది. అయితే తిరుపాలు పేరుమీద 15.24 ఎకరాలు, సుబ్బలక్ష్మమ్మ పేరు మీద 14 ఎకరాలు చొప్పున భూమి ఉన్నట్లు వన్‌బీ, అడంగల్‌లో నమోదై చేయడంతో తమకు 'తల్లికి వందనం'తో పాటు ఇంత సంక్షేమ పథకాలు దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపాలుకి ముగ్గురు, సుబ్బలక్ష్మమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భూమి ఎక్కువగా నమోదు చేయడంతో తల్లికి వందనానికి అర్హత పొందలేకపోయామని వారు వాపోయారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులను పలుమార్లు కలిసి విన్నవించుకున్నా తమ చేతుల్లో ఏమీలేదని దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

30న వింజమూరులో జాబ్‌మేళా

వింజమూరు(ఉదయగిరి): వింజమూరు మండలం బొమ్మరాజు చెరువులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఈ నెల 30న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కే శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అక్మల్‌ను 91778 24585నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

క్లుప్తంగా

డిప్యూటీ డీఈఓ తనిఖీలు



దుత్తలూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కావలి డిప్యూటీ డీఈఓ హరిప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనను అందించాలన్నారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఈఓలు వెంగయ్య, రమేష్, హెచ్ఎం రమణమ్మ ఉన్నారు.

యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేస్తే చర్యలు

ఉదయగిరి రూరల్: గండిపాళెం పాన్నెబోయిన చెంచురామయ్య జలాశయం పరిధిలోని వాగుల్లో యంత్రాలతో ఇసుక తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని జలవనరుల శాఖ డీఈఈ చంద్రమౌళి గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. గండిపాళెం వాగు ప్రాంతంలో కొందరు జేసీబీలతో ఇసుకను తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని ఫిర్యాదులు అందాయన్నారు. ఇసుక అవసరమైన వారు కూలీల సాయంతో ట్రాక్టర్లలో తీసుకెళ్లాలని సూచించారు. జేసీబీతో ఇసుక తవ్వకాలు చేయడం వల్ల భారీ గుంతలు ఏర్పడి భవిష్యత్తులో ప్రమాదకరంగా మారుతాయన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి యంత్రాలను వినియోగించొద్దని సూచించారు.

ఏపీఎం బాధ్యతల స్వీకరణ



సీతారామపురం : మండల వెలుగు ఏపీఎంగా శ్రీరామ శ్రీనివాసరావు గురువారం బాధ్యతల స్వీకరించారు. ఆయన దుత్తలూరులో ఏపీఎంగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న వైనారూత్ పల్నాడు జిల్లాకు బదిలీ అయ్యారు.

ఆత్మకూరు ఆర్టీసీ డీఎంగా శివకేశ్‌యాదవ్



ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజరుగా ఎం శివకేశ్‌యాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నూతన డీఎంను అసిస్టెంట్ డిపో మేనేజర్ రాజ్‌కుమార్‌తో పాటు ఆర్టీసీ యూనియన్ల నాయకులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయాలి

సీతారామపురం : రేషన్‌ను సక్రమంగా పంపిణీ చేయాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చర్యలు తప్పవని తహసీల్దార్ పీవీ కృష్ణారెడ్డి రేషన్ డీలర్లను హెచ్చరించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వృద్ధులు, దివ్యాంగులకు జూలై నెలకు సంబంధించిన రేషన్‌ను ఈ నెల 30న డోర్ డెలివరీ చేయాలని సూచించారు. డీటీ సందాని, ఆర్ఐ సుభాని, వీఆర్వోలు పాల్గొన్నారు.

సర్వే అడ్డగింత

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలోని వినాయక సెంటర్ నుంచి ఎస్సీ కాలనీ వరకు స్థలాలను సర్వే చేపట్టేందుకు గురువారం వచ్చిన సర్వేయర్లను స్థానికులు అడ్డుకున్నారు. ఇటీవల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక స్పందనలో కొందరు దళితులు తమ స్థలాలను సర్వే చేయాలని ఆర్డీఓ పావనికి వినతిపత్రం అందజేశారు. ఆమె సూచనల మేరకు గురువారం మండల సర్వేయర్ అజీజ్ ఆధ్వర్యంలో గ్రామసచివాలయ సర్వేయర్లు సర్వే చేపట్టేందుకు రాగా స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామకంఠం పేరుతోనే స్థలాలు ఉన్నాయని, ఎవరికీ పట్టాలు లేవని, ఒకరి ఇంటి ముందు ఖాళీ స్థలం ఉంటే వారికే చెందుతుందని, మిగిలిన వారు వచ్చి ఆక్రమించుకునేందుకు చూస్తే సహించేది లేదన్నారు. అన్ని వివరాలు తెలుసుకుని అధికారులు సర్వే చేపట్టాలన్నారు. ఖాళీ స్థలాల డాక్యుమెంట్లను తెచ్చేవరకు సర్వేను నిలిపివేయాలని కోరడంతో సర్వే అధికారులు వెనుదిరిగి వెళ్లారు.

ఫ్లోరోసిస్‌పై అవగాహన

వింజమూరు(ఉదయగిరి): వింజమూరులోని పాతూరు, బీసీ కాలనీ, కొత్తూరులోని పాఠశాలల్లో ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రభుత్వ వైద్యురాలు సీహెచ్ దివ్య గురువారం అవగాహన కల్పించారు. అనంతరం 140 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అధిక శాతం మందిలో ఫ్లోరోసిస్ ఉన్నట్లు గుర్తించి మందులు అందజేశారు. హెచ్ఎంలు జే వెంకటేశ్వరరావు, పీ కొండారెడ్డి, షఫిఅహ్మద్ పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

సోమశిల: అనంతసాగరం మండలం రేవూరు, కొత్తపల్లి, అనంతసాగరం, ఉప్పలపాడు, చిలకలమర్రి, సోమశిల కాంప్లెక్స్‌ల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదును గురువారం చేపట్టారు. రాష్ట్ర కౌన్సిలర్ కరీంమొహిద్దీన్, జిల్లా బాధ్యులు రమణారెడ్డి, మహబూబ్‌బాషా, ప్రసాద్, సందాని, ముజీబ్, షఫీ, గోపి, ప్రభుకుమార్, అంజిద్, రత్నారెడ్డి, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వేరుశనగ సాగుపై రైతుల దృష్టి

- వరికి ప్రత్యామ్నాయంగా సాగు
- ఎకరాకు రూ.40వేల వరకు పెట్టుబడి



సంగం మండలం పడమటిపాళెంలో స్ప్రింకర్ల ద్వారా సాగు చేసిన వేరుశనగ పంట

సంగం: జిల్లాలోని రైతులు వేరుశనగ సాగుపై దృష్టి సారించారు. వేరుశనగ పంట లాభదాయకంగా ఉండడంతో ఖరీఫ్ సీజన్‌లో వరికి ప్రత్యామ్నాయంగా ఈ పంట సాగుచేపడుతున్నారు. జిల్లాలోని సంగం, బుచ్చిరెడ్డిపాళెం, అనంతసాగరం, మర్రిపాడు, కలువాయి, కావలి, ఇందుకూరుపేట, విడవలూరు, తదితర మండలాల్లో నిరైతులు పంటను సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వేరుశనగ సాగుకు అనుకూలంగా ఉండే ఇసుక, ఎర్రమట్టి నేలల్లో సుమారు 20వేల ఎకరాల్లో పంటను సాగుచేస్తున్నట్లుగా వ్యవసాయాధికారులు చెబుతున్నారు. గత రబీ సీజన్‌లో ధాన్యానికి ధరలు లేక రైతులు నష్టపోయారు. ఖరీఫ్ సీజన్‌లో పొలాలను బీళ్లుగా ఉంచలేక ప్రత్యామ్నాయ పంటగా వేరుశనగ సాగు వైపు దృష్టి సారిస్తున్నట్లుగా వారు చెబుతున్నారు.

విత్తనాల ఎంపిక..

జిల్లా వ్యాప్తంగా అధిక శాతం రైతులు ట్యాన్-24, బోల్డ్-7 పంట రకాలను సాగుచేస్తున్నారు. ట్యాన్ 73 రకాన్ని అతి తక్కువ మంది మాత్రమే సాగుచేస్తున్నారు. బోల్డ్-7 రకం ఇసుకతో కూడిన గరపనేలలు, నీరు త్వరగా ఇంకిపోయే ఎర్ర నేలల్లో సాగుకు అనువుగా ఉంటుంది. ఒక చదరపు మీటరుకు 44 మొక్కలు ఉండేలా, విత్తనాలను 5 సెం.మీల కంటే ఎక్కువ లోతులో విత్తకుండా రైతులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఎరువుల యాజమాన్యం

వేరుశనగ పంట సాగుకు ముందుగా భూసార పరీక్షలు చేయించుకుని అందుకు అనుగుణంగా ఎరువులను వాడుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. దుక్కిలో 3 నుంచి 4టన్నుల వరకు పశువుల పేడను వేసుకోవాలి. ఎకరాకు 100కిలోల సూపర్‌ఫాస్పేట్, 33కిలోల పొటాష్, 18కిలోల యూరియాను విత్తనాలు విత్తే సమయంలోనే దుక్కిలో వేసుకోవాలి. 30రోజుల తర్వాత తొలి పూత దశలో మరో 10 నుంచి 15కిలోల యూరియా వేసుకోవాలి. ఊడలు దిగే సమయంలో ఎకరాకు 200కిలోల జిప్సమ్‌ను మొక్క మొదళ్ల వద్ద వేసి మట్టితో కప్పాలి. జింక్ లోపంతో ఆకులు చిన్నవిగా మారుతాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఎకరాకు 400గ్రాముల జింక్‌సల్ఫేట్‌ను 200 లీటర్ల నీటితో కలిపి వారం రోజుల్లో రెండుసార్లు పంటపై పిచికారీ చేయాలి. వేరు శనగ సాగుకు విత్తనాల నుంచి దుక్కి, కూలిలు, ఎరువులు , తదితర ఖర్చులు కలిపి ఎకరాకు రూ.40వేల వరకు పెట్టుబడి అవుతున్నట్లుగా రైతులు చెబుతున్నారు.

లాభదాయకంగా సాగు

ప్రస్తుతం వరి పంట కంటే వేరుశనగ సాగు చేస్తున్న రైతులే అధిక లాభాలు పొందుతున్నారు.గతేడాది వేరుశనగ సాగు చేపట్టిన రైతులు లాభాలను పొందారు. పంట కాలం తక్కువ కావడం, తక్కువ సాగు ఖర్చుతో అధిక దిగుబడులు వస్తుండడంతో వరికి ప్రత్యామ్నయంగా వేరుశనగ పంట సాగుపై రైతులు దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా బోల్ట్-7 రకం సాగు చేపట్టడం ద్వారా సాగుఖర్చులు పోను ఎకరాకు సుమారు రూ.30వేల నుంచి రూ.40వేల వరకు ఆదాయం వస్తోందని రైతులు చెబుతున్నారు. బోల్డ్-73 రకం విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మరింత ఆదాయం దిశగా వెళ్లవచ్చునని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సీతారామపురానికి అదనపు బస్సు సర్వీసు



ప్రైవేటు వాహనాన్ని అడ్డుకుంటున్న బద్వేలు డీఎం చైతన్య నిరంజన్

సీతారామపురం : సీతారామపురం-పోరుమామిళ్ల నడుమ అదనపు బస్సు సర్వీసులను నడిపేందుకు చర్యలు తీసుకుంటామని బద్వేలు డిపో మేనేజర్ చైతన్యనిరంజన్ తెలిపారు. గురువారం ఆయన సీతారామపురంలో పర్యటించారు. సీతారామపురం బస్టాండ్ సెంటర్‌లో ప్రయాణికులను ఎక్కించుకుని పోరుమామిళ్లకు వెళుతున్న ప్రైవేటు వాహనాన్ని అడ్డుకుని అందులోని వారిని దింపి డ్రైవర్‌ను మందలించారు. అనంతరం ప్రయాణికులతో మాట్లాడారు. సీతారామపురం నుంచి పోరుమామిళ్లకు ఒకే ఒక్క బస్సు సర్వీసు ఉండడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నామని పలువురు ప్రయాణికులు డీఎంకు విన్నవించారు. అందుకు స్పందించిన డిపో మేనేజర్ ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడొద్దని సూచించారు. ప్రయాణికుల సౌకర్యార్థం సీతారామపురం-పోరుమామిళ్ల నడుమ మరో అదనపు బస్సు సర్వీసును నడుపుతామని తెలిపారు. అలాగే పుణ్యక్షేత్రమైన అరుణాచలానికి సీతారామపురం నుంచి ప్రత్యేక బస్సు సర్వీసును నడపనున్నట్లు వెల్లడించారు.

మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం

జలదంకి: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. మండలాధికారులు తమ శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చదువుకుంటూ వెళ్లారు. ఎంపీపీ జీ వెంకటరమణయ్య, ఎంపీడీఓ బ్రహ్మయ్య ఉత్సవ విగ్రహాలుగా కనిపించారు. కొందరు ఎంపీటీసీలు సమాచారం లేక గైర్హాజరయ్యారు. కాగా గత కొంతకాలంగా ఎంపీడీఓ మండలాధికారులనే కాకుండా వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారులను సైతం విసుక్కుంటూ అవహేళనగా మాట్లాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎంపీడీఓ తీరుపై అసంతృప్తితో మరికొందరు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సమావేశానికి హాజరుకాలేదని తెలుస్తోంది. ఎంపీపీ వెంకటరమణయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో తాగునీరు, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంటున్నట్లు తెలిపారు. ఎంఈఓ నాగేశ్వరరావు, వైస్ఎంపీపీ మేకల ధనమ్మ, ట్రాన్స్‌కో ఏఈ సునీల్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మసూద్, తదితరులు పాల్గొన్నారు.

డీసీపల్లిలో 709 బేళ్ల విక్రయం

మర్రిపాడు: డీసీపల్లి పొగాకు వేలం కేంద్రంలో గురువారం 709 బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వేలానికి 977 బేళ్లు రాగా, 709 బేళ్లను విక్రయించామని చెప్పారు. వేలంలో కిలో పొగాకు గరిష్టంగా రూ.280, కనిష్టంగా రూ.160, సగటున రూ.216.06 ధర పలికిందని వివరించారు. వేలంలో 9 కంపెనీలకు చెందిన వ్యాపారప్రతినిధులు పాల్గొన్నారు.

కలిగిరిలో 421 పొగాకు బేళ్ల విక్రయం

కలిగిరి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం 421 బేళ్లను విక్రయించినట్లు వేలం నిర్వహణాధికారి శివకుమార్ తెలిపారు. వేలానికి జనరల్ క్లస్టర్‌కు చెందిన రైతులు 566 బేళ్లను తీసుకురాగా, 421 బేళ్లను విక్రయించినట్లు చెప్పారు. వేలంలో కిలో పొగాకు గరిష్టంగా రూ.280, కనిష్టంగా రూ.160, సరాసరిన రూ.221.94 ధర పలికిందని వివరించారు. వేలంలో పదహారు కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు.

జూలై నుంచి ముఖఆధారిత హాజరు




మాట్లాడుతున్న సీడీపీఓ సునీత

ఉదయగిరి: ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగనవాడీ కేంద్రాల్లో జూలై 1 నుంచి ముఖఆధారిత హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని సీడీపీఓ సునీత సూచించారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగనవాడీ కార్యకర్తలతో సెక్టార్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేస్తున్న ముఖ ఆధారిత హాజరుపై నిర్లక్ష్యం వహించకుండా ప్రతిఒక్కరూ నమోదు చేయాలన్నారు. యాప్‌లకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న డేటా నమోదును నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. సూపర్‌వైజర్ షాను, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

మహిళా సర్పంచ్‌లకు శిక్షణా తరగతులు ప్రారంభం

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు డివిజన్ స్థాయిలో 9 మండలాలకు చెందిన మహిళా సర్పంచ్‌లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. డీఎల్‌డీఓ రమణయ్య, ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై శిక్షణను ప్రారంభించారు. ఎంపీడీఓ రఫీఖాన్‌తో పాటు పలువురు వక్తలు స్థానిక స్వపరిపాలనలో మహిళా సాధికారతపై అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. కాగా శిక్షణా తరగతులు ప్రారంభం సందర్భంగా మహిళా సర్పంచ్‌లతో కలిసి అధికారులు గ్రూప్ ఫొటో దిగారు. అయితే శిక్షణతో సంబంధం లేని కుట్టు శిక్షణ కేంద్రంలోని మహిళలను కూడా ఫొటోలో చేర్చడాన్ని చూసి పలువురు విస్మయం వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్‌డీ రాష్ట్ర పరిశీలకుడు ప్రసాద్, మాస్టర్ ట్రైనర్లు శివ, జిలానీ బేగ్, శ్రీవిద్య, తదితరులు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం గమనార్హం.

అంగన్‌వాడీ సెక్టార్ మహాసభ



మర్రిపాడు: మండలంలోని డీసీపల్లిలో అంగన్‌వాడీ సెక్టార్ మహాసభను సీఐటీయూ మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, ఐద్వా నాయకురాలు గౌరవరం శ్యామలమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ గతంలో సీఐటీయూ పోరాటాలతోనే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించుకోగలిగామన్నారు. మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా చేసుకోగలిగామన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26వేలు, ట్యాబ్‌లు ఇవ్వాలని, పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షురాలిగా వై వసుంధర, అధ్యక్షురాలిగా బీ సుజాత, కార్యదర్శిగా ఎం అరుణ, రెండో లీడర్‌గా వై సుజాత, మూడో లీడర్‌గా శ్రీలత, మినీగా ఎన్ శాంతి, ఆయాగా వై అనంతకుమారిను ఎన్నుకున్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి



ఉదయగిరి: గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వైద్యారోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంఈఓ శివకల్పన అన్నారు. స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రం భవనంలో వైద్యా ఆరోగ్య సిబ్బందితో సెక్టార్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది కేటాయించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలన్నారు. కీటక జనిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.

అధికారుల అలసత్వంతోనే తీవ్ర అన్యాయం



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న చిన్నాగంపల్లి వాసులు

సీతారామపురం : రెవెన్యూ అధికారుల అలసత్వం, నిర్లక్ష్య వైఖరితోనే తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో తీవ్ర అన్యాయం జరిగిందని మండలంలోని చిన్నాగంపల్లివాసులు వాపోయారు. గురువారం వారు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. చిన్నాగంపల్లికి చెందిన మామిడిశెట్టి తిరుపాలు, యనమల సుబ్బలక్ష్మమ్మకు సర్వేనంబర్ 67-1,51లలో రెండెకరాల చొప్పున అసైన్‌మెంట్ భూమి ఉంది. అయితే తిరుపాలు పేరుమీద 15.24 ఎకరాలు, సుబ్బలక్షమ్మ పేరు మీద 14 ఎకరాలు చొప్పున భూమి ఉన్నట్లు వన్‌బీ, అడంగల్‌లో నమోదై చేయడంతో తమకు 'తల్లికి వందనం'తో పాటు ఇంత సంక్షేమ పథకాలు దక్కలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపాలుకి ముగ్గురు, సుబ్బలక్షమ్మకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. భూమి ఎక్కువగా నమోదు చేయడంతో తల్లికి వందనానికి అర్హత పొందలేకపోయామని వారు వాపోయారు. ఈ విషయమై రెవెన్యూ అధికారులను పలుమార్లు కలిసి విన్నవించుకున్నా తమ చేతుల్లో ఏమీలేదని దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

30న వింజమూరులో జాబ్‌మేళా

వింజమూరు(ఉదయగిరి):వింజమూరు మండలం బొమ్మరాజు చెరువులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఈ నెల 30న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కే శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అక్మల్‌ను 91778 24585నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



సీతారామపురం: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావుమాదిగ

ఉదయగిరి/సీతారామపురం: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. ఉదయగిరి మండలం గన్నేపల్లి, సీతారామపురం మండలం మారంరెడ్డిపల్లి ఎస్సీకాలనీల్లో గురువారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి పల్లెల్లో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి సంబరాలు నిర్వహించాలన్నారు. అనంతరం గ్రామ కమిటీలను నియమించారు. ఎంఎస్పీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి పీ అంబేడ్కర్‌మాదిగ, ఉదయగిరి మండల ఇన్‌చార్జి బీ బాలగురవయ్య, సీతారామపురం మండల కన్వీనర్ కొడవకంటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పదహారు రోజుల పండగ

ఉదయగిరి రూరల్: మండలంలోని గన్నేపల్లి పంచాయతీ పరిధిలో వెలసియున్న అడవి పేరంటాలమ్మ ఆలయంలో పదహారు రోజుల పండగను గురువారం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు నిర్వహించి పదహారు రోజులు పూర్తయిన సందర్భంగా అర్చకులు అమ్మవారికి విశేషాభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఉదయగిరి డిపో మేనేజర్ బదిలీ

ఉదయగిరి రూరల్: ఉదయగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు నెల్లూరు కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ అధికారిగా బదిలీ అయ్యారు. గురువారం ఆయన రిలీవ్ అయి వెళ్లారు. ఈ సందర్భంగా డీఎంను డిపో ఉద్యోగులు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఉదయగిరి రూరల్: గండిపాళెంలోని ఏపీ బాలుర గురుకుల పాఠశాలలో అతిథి ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పుష్పరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ పీజీటీ, టీజీటీ, జీవశాస్త్రం పీజీటీ, పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అర్హులైన వారు జూలై 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2025 డీఎస్సీ నియమ నిబంధనల ప్రకారం ఉప విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలోని కమిటీ ద్వారా డెమో తరగతుల ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు.

వేతనాలు చెల్లించాలని

పారిశుధ్య కార్మికుల నిరసన



అల్లూరులో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు



ఉదయగిరిలో నిరసన తెలుపుతున్న కార్మికులు

ఉదయగిరి/అల్లూరు: తమకు వేతనాలు చెల్లించాలని కోరుతూ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు ఉదయగిరి, అల్లూరులోని ప్రభుత్వ ఆస్పత్రుల ఎదుట గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్నామని తెలిపారు. తమకు ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్నారు. బయట అప్పులు చేసి జీవనం సాగిస్తున్నామన్నారు. ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నా సరైన సమాధానం ఇవ్వడం లేదని వాపోయారు. ప్రభుత్వం స్పందించి వేతనాలను మంజూరు చేయాలని కోరారు. అనంతరం వైద్యాధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

మత్తు పదార్థాలతో జీవితాలు ఛిన్నాభిన్నం



ఆత్మకూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ



అనంతసాగరంలో..



కలిగిరిలో..



ఉదయగిరిలో ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు



సంగంలో..



ఏఎస్‌పేటలో..

ఆత్మకూరు: మత్తు పదార్థాలకు బానిసైతే జీవితాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఛిన్నాభిన్నం అవుతాయని ఆత్మకూరు డీఎస్పీ కే వేణుగోపాల్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరులో పోలీసుల ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పోలీసు స్టేషన్ నుంచి మున్సిపల్ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి మానవహారం నిర్మించారు. పోలీసు స్టేషన్ వద్ద డీఎస్పీ ర్యాలీని ప్రారంభించి మాదక ద్రవ్యాలతో తలెత్తే అనర్థాలను వివరించి దూరంగా ఉండాలని యువతకు సూచించారు. సీఐ గంగాధర్, ఎస్సైలు ఎస్‌కే జిలానీ, బీ సాయిప్రసాద్, తిరుమలేశ్వరరావు, సీహెచ్‌సీ వైద్యులు అస్మా, టీ చంద్రారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ జీ వేణు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు వాగాల శ్రీహరి, ఏఎన్ఎంలు, నర్సులు, ఆశాకార్యకర్తలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సోమశిల: అనంతసాగరంలో ఎస్సై సూర్యప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీ హైస్కూల్ నుంచి బద్వేల్ రోడ్డు వరకు విద్యార్థు తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక అనర్థాలు తలెత్తుతాయన్నారు. వాటికి బానిసవ్వడం వల్ల జీవితాలు నాశనమవుతాయన్నారు. యువత మేల్కొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

సంగం: స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి జాతీయ రహదారి వరకు విద్యార్థులతో కలిసి పోలీసులు గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్మించారు. ఎస్సై రాజేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలతో తలెత్తే అనర్థాలపై అవగాహన కల్పించారు.

అనుమసముద్రంపేట: ఏఎస్‌పేటలో ఎస్సై సైదులు ఆధ్వర్యంలో ఠాగూర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులతో కలిసి పోలీసులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్లు రమణారెడ్డి, దొరస్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ఉదయగిరి: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఉదయగిరి సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి అంజయ్య, సీఐ వెంకట్రావ్ కోరారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మత్తు పదార్థాలతో తలెత్తే అనర్థాలపై వారు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు, పోలీసు సిబ్బంది, న్యాయవాదులు రంగనాయకుల స్వామి ఆలయం నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఎక్సైజ్ సీఐ లక్ష్మణస్వామి, ఎస్సైలు ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాసులు, రఘునాథ్, ఆదిలక్ష్మి, శివరామకృష్ణారెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ మెలిక్రోషన్, వైద్యాధికారిణి శివకల్పన, ఫారెస్ట్ రేంజర్ కుమారరాజా, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ప్రిన్సిపల్ ఎల్ నారాయణస్వామి ఆధ్వర్యంలో అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.

కలిగిరి: కలిగిరిలో సీఐ వెంకటనారాయణ, ఎస్సై వెంకటనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఎక్సైజ్ సీఐ మహ్మద్ అబ్దుల్ ఖలీల్, వింజమూరు, జలదంకి ఎస్సైలు వీరప్రతాప్, లతీఫ్‌ఉన్నీసా, తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాలు చిత్తు

కావలి(జలదంకి): మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు అవుతాయని, వాటికి బానిసై యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి సూచించారు. కావలిలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ నుంచి పెండెం వారి వీధి వరకు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఆర్డీవో వంశీకృష్ణ, డీఎస్పీ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.